**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విలేకరులుగా పనిచేయడానికి ఆహ్వానిస్తున్నాము. సామాజిక దృక్పదం, అవినీతి, అక్రమాలపై అక్షర గళాన్ని వినిపించే దమ్మున్న విలేకరులు 'అక్షర వెలుగు' తెలుగు దిన పత్రికలో పని చేయడానికి ఈ క్రింది మేయిల్ అడ్రస్‌కు వివరాలను పంపండి

Mail: aksharavelugudaily@gmail.com

8985893382



www.aksharavelugu.com

# అక్షర వెలుగు

జనం కోసం - మన అక్షరం

తెలుగు దిన పత్రిక

శుక్రవారం

03. 06. 2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

సంపుటి - 01, సంచిక-94

పేజీలు - 4 వెల రూ. 5

ఎడిటర్ :
గోసుకొండ పృద్విరాజు

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak


# రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- ఆనాడు ఆంధ్రా పాలకులు..ఇప్పుడు కేంద్రం
- తెలంగాణ పట్ల కొనసాగుతున్న వివక్ష
- అభివృద్ధికి మోకాలడ్డుతున్న కేంద్రం
- నిధుల విడుదలలో తీవ్ర పక్షపాత ధోరణి
- చట్టబద్ధంగా రావాల్సిన నిధులకూ కోతే
- హామీలను తుంగలో తొక్కడం దారుణం
- ధాన్యం కొనుగోళ్లలోనూ అదే నిర్లక్ష్యం
- కార్పోరేట్లకు కొమ్ముకాస్తే రైతుల పట్ల పక్షపాత ధోరణి
- రాష్ట్రాల హక్కులను హరించేలా కేంద్ర విధానాలు
- ఆర్థిక ఆంక్షలు విధిస్తూ అభివృద్ధికి అడ్డుపుల్లలు
- రాష్ట్ర అవతరణోత్సవాల్లో కేంద్రం తీరును ఎండగట్టిన సిఎం కెసిఆర్





- **ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా**
- **పెద్ద ఎత్తున ఆస్పత్రుల నిర్మాణం**
- **సౌకర్యాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు**
- **క్యాథ్ ల్యాబ్‌లు, డయోగ్నస్టిక్ సెంటర్ల ఏర్పాటు**
- **ఆవిర్భావ వేడుకల్లో సిఎం కెసిఆర్ వెల్లడి**

- దళితబంధు ఓ సామాజిక ఉద్యమం
- స్వశక్తితో జీవించాలన్న లక్ష్యంతో చేపట్టాం
- దళితులను ఆర్థికంగా బలోపేతం చేసే కార్యక్రమం
- దేశంలో మరెక్కడా లేని విధంగా పథకం అమలు
- పేదలకు గూడు కల్పించడంకోసమే డబుల్ బెడ్రూం ఇళ్లు
- సొంత జాగా ఉన్న వారికి కూడా 3 లక్షల సాయం
- అవతరణ దినోత్సవంలో సిఎం కెసిఆర్ వెల్లడి

- ధ్వంసమైన తెలంగాణను బాగు చేసుకుంటున్నాం
- పల్లె పట్టణ ప్రగతితో గణనీయమైన మార్పులు
- గ్రామాలు, పట్టణాలను అభివృద్ధి చేసుకోవాలన్న సంకల్పం
- కేంద్రం ప్రకటించిన ఉత్తమ గ్రామాల జాబితాలో మనే ముందు
- నేటి నుంచి మూడో విడత పల్లె,పట్టణ ప్రగతి కార్యక్రమం
- ఆవిర్భావ వేడుకల్లో సిఎం కెసిఆర్ వెల్లడి



**హైదరాబాద్, జూన్ 2 (అక్షర వెలుగు):** ఆంధ్రప్రదేశ్‌లో అంతర్భాగంగా ఉన్న సమయంలో తెలంగాణ పట్ల సమైక్య పాలకులు చూపిన వివక్షనే ఇప్పుడు కేంద్రం తెలంగాణ పట్ల చూపుతోందిన సిఎం కెసిఆర్ ఘాటుగా విమర్శించారు. ప్రత్యేక తెలంగాణగా ఆవిర్భవించి అభివృద్ధిలో దూసుకుపోతున్నా కనీస చేయూత ఇవ్వడంలో కేంద్రం నిర్లక్ష్యంగగా వ్యవహరిస్తోందన్నారు. స్వరాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపు తుందని సీఎం కేసీఆర్ ఆరోపించారు. ఆనాడు ఆంధ్రాపాలకులు,ఇవాళ కేంద్రం ఇద్దరూ తెలంగాణ పట్ల తమ దుర్నీతిని చాటుకుంటున్నారని అన్నారు. ప్రగతిశీల రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహం అందించాల్సింది పోయి, నిరుత్సాహం కలిగించేలా కేంద్రం వ్యవహరించడం విచారకరమన్నారు. పబ్లిక్ గార్డెన్స్‌లో తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సిఎం కెసిఆర్ కేంద్రం తీరును తూర్పారా బట్టారు. ఈ సందర్భంగా కేంద్రం తీరును ఎండగట్టారు. తెలంగాణ ఏర్పడిన తొలినాళ్ల నుంచే వివక్ష ప్రారంభమైందని, రాష్ట్ర ఆవిర్భావ వేడుకలైనా జరుపుకోక ముందే ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌కు కట్టబెట్టిందని, దీంతో లోయర్ సీలేరు విద్యుత్ ప్రాజెక్టును మనం కోల్పోయామన్నారు. దీంతో కేంద్రం అప్రజాస్వామిక వైఖరిని నిరసిస్తూ బంద్ పాటించాల్సి వచ్చింది. ఒక్కమాటలో చెప్పాలంటే, ఆనాటి నుంచి నేటివరకూ మన రాష్ట్ర హక్కుల సాధనకు కేంద్రంతో ఏదో రకంగా పోరాటాన్ని కొనసాగించాల్సి వస్తున్నదని అన్నారు. ఐదేళ్లపాటు హైకోర్టు విభజన చేయకుండా కేంద్రం తాత్సారం చేసింది. మన హైకోర్టు మనకు ఏర్పాటైన తర్వాత అవసరమైన సిబ్బందిని, నిధులను, భవనాలను సమర్థవంతంగా

2వ

## చార్మినార్ వద్ద నామజ్ కోసం సంతకాల సేకరణా?

కుటుంబ పాలనతో శ్రీలంక మాదిరి పరిస్థితులు

మోదీతి సుపరిపాలన..కెసిఆర్‌ది కుటుంబపాలన

జీతాలు ఇవ్వలేని స్థితికి దిగజారిందన్న బండి



**హైదరాబాద్, జూన్ 2 (అక్షర వెలుగు):** కుటుంబ పాలనతో శ్రీలంక మాదిరి పరిస్థితులు తెలంగాణలో రాబోతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఎనిమిదేళ్ల పాలన భేష్ అని అన్నారు. మోదీ సుపరిపాలనను తెలంగాణ

2వ

## శ్రీకాంతాచారి ఆత్మహత్య చేసుకున్న రోజే ఆవిర్భావోత్సవం

ఈ యేడు డిసెంబర్ 3న బహిరంగ సభ పెడతా

అమరుల స్థూపం వద్ద కెఎ పాల్ నివాళి



**హైదరాబాద్, జూన్ 2 (అక్షర వెలుగు):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ కుటుంబంలో ఎవరూ బలి కాలేదని అన్నారు. ప్రజాశాంతి పార్టీ తరపున శ్రీకాంత్ చారి తండ్రిని ఎమ్మెల్యేగా నిలబెడతామన్నారు. డిసెంబర్ 3వ తేదీన శ్రీకాంత్ చారి తెలంగాణ కోసం బలిదానం చేసుకున్న రోజని, ఆ రోజున

2వ

## అధికారికంగా కేంద్రం ఆవిర్భావ వేడుకలు

ఈ వేడుకలు తెలంగాణ అమరులకు అంకితం

ఆవిర్భావ వేడుకల్లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 2 (అక్షర వెలుగు):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తన నివాసంలో జెండా ఆవిష్కరించారు. అలాగే అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. దేశానికి స్వాతంత్యం÷-ర వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగా అనేక రాష్ట్రాల ఆవిర్భావ దినోత్సవాలను

3వ

## తెలంగాణకు గులాబీ చీడ పట్టింది

అమరుల త్యాగాలకు అర్థం లేకుండా పోయింది

ట్విట్టర్ ద్వారా శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 2 (అక్షర వెలుగు):** రాష్ట్ర ప్రజలకు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ట్విటర్ వేదికగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సోనియాగాంధీ చొరవతో అరవై ఏళ్ల ఆకాంక్షలకు ప్రతిరూపంగా రాష్ట్రం ఏర్పడిందన్నారు. వందలాది మంది అమరుల త్యాగాలతో సాధించుకున్న రాష్ట్రానికి... గులాబీ చీడ పట్టుకుందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఎనిమిదేళ్ల తెరాస పాలనలో ప్రతి ఒక్కరికీ ఏడుపే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. అమరుల త్యాగాలకు విలువ లేకుండా విధ్వంస పాలన సాగిస్తున్న గులాబీ చీడను

2వ

## తెలంగాణ పట్ల బిజెపి క్షుద్ర రాజకీయాలు

ఎన్నడు లేనిది ఢిల్లీలో ఆవిర్భావ వేడుకలా

మండిపడ్డ మంత్రి జగదీశ్వర్ రెడ్డి



**సూర్యాపేట, జూన్ 2 (అక్షర వెలుగు):** తెలంగాణ విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం క్షుద్ర రాజకీయం చేస్తుందని మంత్రి జగదీష్ రెడ్డి బీజేపీపై నిప్పులు చెరిగారు. ఎన్నికల్లో లబ్దిపొందాలనే బీజేపీ ఢిల్లీలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చేపడుతున్నదని మంత్రి అన్నారు. గురువారం ఆయన సూర్యపేట క్యాంపు

3వ

## దేశానికే సరికొత్త అభివృద్ధి నమూనా కెసిఆర్ లక్ష్యం

ఆవిర్భావ వేడుకల్లో మంత్రి పువ్వాడ అజయ్ వెల్లడి



**ఖమ్మం, జూన్ 2 (అక్షర వెలుగు):** కేసీఆర్ పాలన దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని రవాణశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలలో భాగంగా ఖమ్మం వీడీవోస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను మంత్రి పువ్వాడ ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి సర్కిల్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్స్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ

2వ

## అమరులకు నివాళి అర్పించిన కాంగ్రెస్

ఎనిమిదేళ్లవుతున్నా ఏదీ అభివృద్ధి ● ప్రశ్నించిన కాంగ్రెస్ నేతలు భట్టి తదితరులు




**హైదరాబాద్, జూన్ 2 (అక్షర వెలుగు):** తెలంగాణ వస్తే అన్ని వర్గాల వారు బాగుంటారని అందరూ ఆశించారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ..తెలంగాణ ఏర్పడి 8 ఏళ్లు అవుతుందని.. అయినా ఇప్పటికి తెలంగాణ ఆశయాలు సాకారం కాలేదన్నారు. కాంగ్రెస్

2వ

## ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం



**హైదరాబాద్, జూన్ 2 (అక్షర వెలుగు):** ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో గురు వారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు , ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కమిటీ చైర్పర్సన్ శ్రీమతి ఇందిరా శోభన్ గారు జాతీయ జెండా ఎగురవేశారు ఈ కార్యక్రమంలో సెర్చ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర ఆఫీసు బెరర్లు, రాష్ట్ర నాయకులు ,జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు, తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు అమరులైన వారి కుటుంబ సభ్యులను ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరపున సన్మానం చేసి శాలువాతో సత్కరించారు,

3వ

## సంపాదకీయం

### నినాదాలు కాదు... విధానాలు కావాలి !

దేశంలో గుణాత్మకమార్పు, ప్రత్యామ్నాయ రాజకీయాలు, మోడీని గద్దెదించడం వంటి నినాదాలు, లక్ష్యాల తో బయలుదేరుతున్న వారు..ముందుగా దేశం కోసం ఎలాంటి ప్రజాకార్యక్రమాలు అమలు చేయబో తున్నారో ప్రకటించాలి. ఇప్పుడు ప్రజలకు భారంగా మారిన మోడీ విధానాలపై స్పష్టమైన విధాన ప్రకటన రావాలి. ఇందులో కాంగ్రెస్ కావచ్చు, కెసిఆర్ కావచ్చు, శరద్‌పవార్ కావచ్చు,మమతా బెనర్జీ కావచ్చు.. లేదా ఇతరులు ఎవరైనా తమ ప్రణాళిక ఏమిటో ప్రకటించాలి. అంతేగాకుండా దాని అమలుకు గల అవకాశా లను కూడా వివరించాలి. అప్పుడే ప్రజలు వారిని నమ్ముతారు. రాబోయే రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికకు ముందుగానే తమ విధానాలు ప్రకటించడం ద్వారా ప్రజల్లో నమ్మకం కలిగించాలి. మోడీకి భిన్నం గా ఏం చేయబోతున్నామో చెప్పగలగాలి. ధరల పెరుగుదలకు కళ్ళెం వేయడంతో పాటుగా నిరుద్యోగ సమస్యను నిర్మూలించడానికి అత్యవసర చర్యలు ఏమిటన్నది చెప్పాలి. వామపక్ష, ప్రజాతంత్ర,రాజకీయ శక్తులు అన్నీ ఏకతాటిపైకి వచ్చి ప్రజలకు వాగ్దానం చేయాలి. వారికి ఇదే ప్రాధాన్యతా ఎజెండాగా మారాలి. ధరల పెరుగు దల, నిరుద్యోగానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా చర్చలను విస్తరించాల్సి వుంది. కేవలం మోడీని తిట్టిపోస్తూ, రాష్ట్రాలకు ఏమీ చేయలేదనో లేకపోతే తామైతే ఇలాచేస్తాం..అలా చేస్తాం అనకుండా ప్రణాళికబద్ధ విధానం దేశ ప్రజల ముందుంచాలి. ప్రస్తుతం దేశం ద్రవ్యోల్బణం గుప్పెట్లో నలుగుతోంది. దీంతో నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఫలితంగా, గ్రామీణ, పట్టణ పేదలపై ఈ భారం మరింతగా పెరిగి వారి జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి.మే మాసానికి రిటైల్ ద్రవ్యోల్బణం 7.8 శాతంగా వుంది. గత ఎనిమిదేళ్ళలో ఇదే అత్యధికం. ఆహార ధరల ద్రవ్యోల్బణం 8.38 శాతంగా వుంది. గత 17 మాసాల్లో ఇదే అత్యధికంగా నమోదైంది. ఏప్రిల్‌లో టోకు ధరల సూచీ ద్రవ్యోల్బణం ఏకంగా 15.08 శాతానికి పెరిగింది. ప్రస్తుత 2011-12 సిరీస్‌ల్లో ఇదే అత్యధికంగా వుంది. సాధారణంగా పేదల నుండి సంపన్నులకు ఆదాయం బదిలీ కావడానికి ఈ ద్రవ్యోల్బణం దారి తీస్తుంది. మార్కెట్‌పై నియంత్రణ కలిగిన కార్పొరేట్లు అధిక ఉపకరణాల వ్యయ భారాన్ని వినియోగదారులకు బదిలీ చేస్తారు. మరో పక్క తమ లాభాలను మాత్రం అలాగే కొనసాగిస్తూ వుంటారు. అయితే లోతుగా ఆలోచిస్తే ఈ గణాంకాలు పేర్కొనడం వల్ల సామాన్యులకు ముఖ్యంగా పేదలకు అర్థం కావు. నిత్యావసరాల ధరలు , కూరగాయలు, వంటనూనెలు, వంట గ్యాస్ వంటి వాటి ధరలు పెరిగాయని అర్థం. దీనివల్ల పేదలు, దిగువ మధ్య తరగతి కుటుంబాల వారు తక్కువ తినాల్సి వస్తోందని గుర్తించాలి. ఇలాంటి సమయంలో కొనుగోలు శక్తి పోవడంతో వారి పిల్లల కు పోషకాహారం పెట్టడంలో విఫలమవుతున్నారు. కనీస స్థాయిలో బతకడానికి అవసరమైన వస్తువుల ను కూడా కొనలేని నిస్సహాయత వారిని ఆవరిస్తోంది. ఉత్తర భారతంలో ప్రధాన ఆహారమైన గోధుమల ధర ఏడాది కాలంలో గణనీయంగా పెరిగింది. వంట నూనెల ధరలు లీటరుకు దాదాపు రూ.200పైగానే వున్నాయి. కూరగాయల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. ద్రవ్యోల్బణం కారణంగా లక్షలాదిమంది ప్రజలు ముఖ్యంగా వీధుల్లో తిరిగి అమ్ముకునేవారు, చిన్నా చితక పనులు చేసుకునేవారు, చిన్నగా వ్యాపారాలు చేసుకునేవారు జీవనోపాధి కోల్పోవడమే. చిన్న, సూక్ష్మ తరహా సంస్థలను బాగా దెబ్బతీస్తోంది. ద్రవ్యోల్బణం కారణంగా ఇంధన ధరలు విపరీతంగా పెరగడం భరించలేనిదిగా తయారయ్యింది. పెట్రోల్, డీజిల్, ద్రవరూపం లోని గ్యాస్‌లపై కేంద్ర పన్నులు నెమ్మదిగా పెంచుతూ కేంద్ర ప్రభుత్వం విధానాలకారణంగా వీటి ధరలు అనూహ్యంగా పెరిగాయి. ఇది ఉక్రెయిన్ యుద్ధానికి చాలా ముందుగానే ప్రారంభమైంది. తర్వాత వచ్చిన యుద్ధం ఈ పరిస్థితిని మరింత దుర్భరం చేయడానికి దారి తీసింది. ఇంధనమనేది సార్వజనీన వస్తువైనందున పెట్రోల్, డీజిల్ ధరల పెంపు అన్ని వస్తువుల ధరలపై ప్రభావాన్ని చూపుతుంది. ద్రవ్యోల్బణం ఇంత ఆందోళనకర స్థాయిలో పెరిగినా మోడీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అనుసరిస్తోంది. ద్రవ్యోల్బణం చూపించే ప్రభావం తక్కువేనని చెప్పే ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వివిధ వినిమయ వర్గాల్లో వాస్తవ ద్రవ్యోల్బణం రేటులో మార్పును నెలవారీ ఆర్థిక నివేదిక స్పష్టంగా తెలియచేస్తోంది. ఈ విషయాన్ని మోసపూరితంగా దాచి పెడుతోంది. పట్టణ, గ్రామీణ వర్గాల వారికి, అన్ని గ్రూపుల వారికి ధరలు పెరిగినపుడటికీ సాపేక్షంగా చూసినట్లైతే ఇతర కేటగిరీల వారికి ఈ ప్రభావం చాలా తక్కువగా వుంటుంది. అందువల్ల వాస్తవ ద్రవ్యోల్బణం రేటు 6.8 శాతం నుండి 5.7 శాతానికి తగ్గినప్పటికీ పట్టణ పేదలు మరింత దారుణంగా దెబ్బతింటారు. పెద్దగా పొదుపు మొత్తాలు లేకుండా, కేవలం వేతనాదాయాలు కలిగిన వారిని ముఖ్యంగా ఆహార ద్రవ్యోల్బణానికి సంబంధించి పెద్ద మొత్తంలో ఆహారం కొనుగోలు చేసేవారిని నేరుగా ఈ ద్రవ్యోల్బణం దెబ్బ తీస్తుంది. ఇక సంపన్న, ఎగువ మధ్య తరగతి వర్గాల వారు ఆర్థిక సాధనాలు, స్టాక్ మార్కెట్‌ల ద్వారా తమ ఆదాయాలను కాపాడుకో గలుగుతారు. ఈ స్టాక్ మార్కెట్లలో ద్రవ్యోల్బణం రేటుతో పాటు ధరలు కూడా పెరుగుతాయి. అందువల్ల వారు చాలా వరకు తమ ఆదాయాలను రక్షించుకోగలుగుతారు. సంపన్నులకు వున్నట్లుగా, ఆదాయాల్లో ఏర్పడే నష్టాన్ని భర్తీ చేసుకోవడానికి పేదలకు మరే ఇతర యంత్రాంగాలు వుండవు. ధరల పెరుగుదలపై పోరాడేందుకు, పెట్రోలియం ఉత్పత్తులపై అన్ని సర్‌చార్జిలను, సెస్సులను తక్షణమే ఉపసంహరించాలని పోరాడితే తప్ప సమస్యకు పరిష్కారం లేదు. పెట్రోల్, డీజిల్ ధరలు అదుపులోకి తీసుకురావడానికి ఇదొక్కటే మార్గం. అన్ని నిత్యావసరాలను, ముఖ్యంగా వంటనూనెలు, పప్పు ధాన్యాలను సరఫరా చేయడం ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలి. గత రెండేళ్ళుగా కోవిడ్ మహమ్మారి కారణంగా ప్రజల ఆదాయాలు, జీవనోపాధులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈక్రమంలో విపక్షాలు ప్రజలకు మేలు చేసే లక్ష్యంతో ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగాలి. ప్రజలకు ఆమోదయోగ్యమైన, ఆచరణసాధ్యమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. అప్పుడే విపక్షాలను ప్రజలు నమ్మగలుగుతారు.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చిన కెసిఆర్

**అభివృద్ధిలోనూ ముందుచూపుతో పరుగులు ❑ కెసిఆర్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి**

**అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ❑ ఆవిర్భావ వేడుకల్లో ప్రగతిని వివరించిన మంత్రి హరీష్ రావు**



**సిద్దిపేట, జూన్ 2 (అక్షర వెలుగు):** తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ఉద్యమాన్ని ముందుకు నడిపించడానికి పదవులను త్యాగం చేసి, ప్రాణాలను పణంగా పెట్టి 14 ఏళ్ల పాటు ఉద్యమాన్ని సుదీర్ఘంగా నడిపించి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకే దక్కుతుందని మంత్రి హరీష్ రావు అన్నారు. వేలాది మంది బిడ్డలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం బలిదానం అయినందున వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర సాధన ఘనత అమరులదే. అమరుల త్యాగం వెల కట్టలేనిది. అమరులైన తెలంగాణ బిడ్డలకు ఈ సందర్భంగా నా జోహార్లు అర్పిస్తున్నాను. సిద్దిపేటలో జరిగిన అవతరణ ఉత్సవాల్లో జెండా ఎగురేసిన అనంతరం మంత్రి హరీష్ రావు మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిన అనతికాలంలోనే దేశంలోకెల్లా అగ్రగామి రాష్ట్రంగా రూపుదాల్చిందన్నారు.. ఉద్యమ సారథినే, స్వరాష్ట్ర రథసారథిగా ప్రజలు ఎన్నుకున్నారు. తెలంగాణ పునర్నిర్మాణ బాధ్యతను వారి భుజస్కంధాల పైనే మోపారు. రాష్ట్రాన్ని మునుముందుకు నడిపిస్తున్న కెసిఆర్‌కు చేయూతనివ్వడం అందరి బాధ్యత. ముఖ్యంగా ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రజలంతా భాగస్వామ్యులు కావాలి. అప్పుడే మనం కలలు కంటున్న బంగారు తెలంగాణ సుసాధ్యం చేసుకోగలమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ కోసం జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని ఆయన వివరించారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు వలన వ్యవసాయ రంగంలో గణనీయమైన అభివృద్ధిని సాధించామని అన్నారు. రైతు బంధు పథకం ద్వారా ప్రతి రైతుకు సంవత్సరానికి ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సహాయం కొరకు ఇప్పటి వరకు జిల్లాలో 2 వేల 140 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు భీమా పథకం ద్వారా ఏకారణంగానైన రైతు మరణిస్తే ఆ కుటుంబమునకు 5 లక్షల రూపాయలు ఉచిత భీమా అందుతుంది. జిల్లాలో కాళేశ్వర జలాలు పుష్కలముగా లభ్యమవుతున్న తరుణములో ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ ఫామ్ సాగును 50 వేల 585 ఎకరముల విస్తీర్ణములో సాగు చేయుటకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తెలంగాణ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు డిజిటల్ తరగతి గదులు, మరమ్మత్తులు, అవసరమైన ఫర్నిచర్, మరుగుదొడ్లు, డిజిటల్ తరగతి గదులు, త్రాగునీటి వసతి వంటి 12 అంశాలతో మౌలిక వసతులను కల్పించడం ద్వారా మౌలిక సదుపాయలు సమగ్ర అభివృద్ధి కోసం మన ఊరు- మన బడి, మన బస్తీ- మన బడి అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. రాష్ట్రంలో అన్నీ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో విధ్యాబోధనను అందించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పాఠశాలలకు మౌళిక సదుపాయలను కల్పించడం ద్వారా విద్యార్థులకు అనుకూలమైన, అభ్యాసన వాతావరణం సృష్టించిందన్నారు. ఈ కార్యక్రమం మొదటి దశలో భాగంగా జిల్లాలోని అత్యధిక సంఖ్య కల్గిన 343 పాఠశాలలను 89 కోట్ల రూపాయల వ్యయంతో మౌలిక వసతులు కల్పించబడుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుండి 8 తరగతుల వరకు ఆంగ్ల మాధ్యమం ప్రవేశ పెట్టడాన్ని జరిగిందన్నారు. అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో దళిత జాతి ఆర్థిక ప్రగతి లక్ష్యంగా కెసిఆర్ దళిత బంధు ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. జిల్లాలో దళితబంధు పథకం ద్వారా 6 నియోజక వర్గములలో ఇప్పటి వరకు 495 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయలు చొప్పున 49 కోట్ల 50 లక్షల రూపాయలతో వివిధ రకములైన మినీ డైరీ, పౌల్ట్రీ ఫారం, గొర్రెల పెంపకం, ట్రాక్టర్లు, కార్లు, ఆటోలు, మొబైల్ టిఫిన్ సెంటర్లు మొదలగు పథకములను ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో రైతులు పండిన దాన్యం నిల్వచేయుట కొరకు 26 గోదాములు నిర్మించడం జరిగింది. జిల్లాలోని సిద్దిపేట,గజ్వేల్ పట్టణములలో సమీకృత మార్కెట్లను, రైతు బజార్లను నిర్మించడం జరిగింది. మిర్చి పండించు రైతుల కొరకు చిన్న కోడూర్ లోని గంగాపూర్ నందు మిర్చి మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగింది. జగదేవ్ పూర్, చిన్నకోడూర్ , దుబ్బాక మండల కేంద్రములలో కూరగాయల మార్కెట్ ను నిర్మించడం జరిగింది. చేర్యాల ,హుస్నాబాద్ లలో రైతు బజార్లను నిర్మించడం జరుగుతున్నది. గజ్వేల్ లో పత్తి రైతుల కొరకు 22 ఎకరాలలో అధునాతన మార్కెట్ నిర్మాణం 2 కోట్ల 24 లక్షల రూపాయల వ్యయం తో నిర్మాణ పనులు జరుగుతున్నది. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో తెలంగాణ రాష్ట్రం రూపురేఖలే మారనున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వార జిల్లాలోని 3 వేల 516 చెరువులు మరియు 3 వేల 267 చెక్ డ్యాములు నింపడం జరిగినది. ఆరోగ్య తెలంగాణ సాధనలో భాగంగానే ప్రభుత్వం ఇంటింటికి సురక్షితమైన మంచినీరు అందించాలని సదాశయంతో ప్రభుత్వం మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా జిల్లాలోని 752 ఆవాసాలకు 1 వేయి 600 కోట్ల రూపాయల అంచనాలతో పనులు చేపట్టబడినవి. రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవించే గర్భిణీ స్త్రీలకు కె.సి.ఆర్ కిట్టు పథకం ద్వారా ఈ జిల్లాలో ఇప్పటి వరకు 41 కోట్ల 38 లక్షల రూపాయలు వ్యయంతో 44 వేల 50 కె.సి.ఆర్. కిట్లను లబ్దిదారులకు అందజేయడం జరిగినది. పేదలకు గౌరవ ప్రదమైన సౌకర్య వంతమైన నివాసము ఉండాలని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రెండు పడకల గదుల ఇండ్ల నిర్మాణం పథకం క్రింద జిల్లాకు 15 వేల 929 ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. రాష్ట్రంలో అన్ని గ్రామాలు పచ్చదనం, పరిశుభ్రతతో వెల్లి విరియాలని పల్లె ప్రగతి, హరితహారం చేపట్టిందన్నారు. హరితహారంలో భాగంగా నేటి వరకు 14 లక్షల 84 వేల మొక్కలు నాటడం జరిగిందన్నారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో విద్యుత్ కొరతలతో సతమతమవుతుండగా మన తెలంగాణా రాష్ట్రంలో 24 గంటలు నిరంతరాయంగా ఎలాంటి ఆటంకం లేకుండా గృహ అవసరాలకు మరియు పారిశ్రామిక అవసరాలకు విద్యుత్ సరఫరా చేయబడుతున్నది. ధరణి పోర్టల్ ను ప్రారంభించి, రైతులకు సంబంధించిన వివరాలను అందరికీ పోర్టల్ లో అందుబాటులో ఉండేలా రూపొందించామని అన్నారు. నిరుద్యోగులైన యువతి, యువకులకు యస్.ఐ మరియు కానిస్టేబుల్ ఉద్యోగులు సాదించుటకు గాను 1 వేయి 162 అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది. ప్రభుత్వ పథకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేస్తూ వాటి ఫలాలను ప్రజలకు చేరేలా నిరంతరం శ్రమిస్తూ మన సిద్దిపేట జిల్లాను వివిధ రంగాలలో రాష్ట్రములోనే అగ్రగామిగా నిలుపుతున్న మన జిల్లా యంత్రాంగానికి నా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. శాంతి భద్రతలు పరిరక్షించటం, నేరాలను అదుపు చేయటంలో ఆధునిక సాంకేతిక సమాచారాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ నిరంతరం కృషిచేస్తున్న పోలీస్ యంత్రాంగానికి అభినందనలు తెలియజేస్తున్నాను. బంగారు తెలంగాణ, మన ప్రజలందరి సర్వతో ముఖాభివృద్ధి సాధనలో అందరూ భాగస్వాములై తమ వంతు పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మీ అందరికి మరో సారి శుభాకాంక్షలు తెలుపుతున్నానని మంత్రి అన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



(మొదటి పేజి తరువాయి) సమకూర్చుకున్నాం. రాష్ట్రంలో న్యాయవ్యవస్థ బలోపేతానికి చేసిన కృషికి గౌరవ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇటీవల ప్రభుత్వాన్ని ప్రశంసించారని తెలిపారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలకు రూ.24 వేల కోట్ల నిధులు ఇవ్వాలని నీతి ఆయోగ్ చేసిన సిఫార్సులను కూడా కేంద్రం ఖాతరు చేయలేదు. కొత్త రాష్ట్రానికి అదనపు నిధులు ఇవ్వాలని నేనే స్వయంగా అనేకమార్లు ప్రధాన మంత్రికి విన్నవించినా ప్రయోజనం శూన్యంగా మారింది. కరోనాతో దేశం ఎంతటి ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్నదో అందరికీ తెలుసు. ఆ క్లిష్ట సమయంలో కూడా కేంద్రం రాష్ట్రాలకు నయాపైసా అదనంగా ఇవ్వలేదు. పైగా న్యాయంగా రావల్సిన నిధులపై కూడా కోత విధించింది. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రంలోని ఆ నాటి 9 ఉమ్మడి జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా ప్రకటించింది. కానీ, ఈ జిల్లాలకు రావాల్సిన నిధులు ఇవ్వడంలో తగని జాప్యం చేస్తోంది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పన్ను మినహాయింపుతో పాటు ఇతర ప్రోత్సాహకాలు ఇవ్వాలని ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం పేర్కొంది. కానీ, కేంద్రం చెప్పుకోదగ్గ ప్రోత్సాహకాలు ఏపీ ఇవ్వలేదు. విభజన చట్టంలోని హామీలన్నీ బుట్టదాఖలు చేసింది. బయ్యారం స్టీల్ ప్లాంటు, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీల విషయంలో అతీగతీ లేదని అన్నారు. తెలంగాణలో ఐటీఐఆర్ ఏర్పాటు చేయకుండా కేంద్రం తీరని అన్యాయం చేసింది. ఇది అమలుచేసి ఉంటే ఐటీ రంగం మరింతగా పురోగమించి ఉండేది. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాదిమందికి ఉపాధి అవకాశాలు లభించి ఉండేవి. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం రెండు రాష్ట్రాల్లోని నియోజకవర్గాలను డీలిమిట్ చేయాలని స్పష్టంగా పేర్కొన్నది. కానీ, ఇపుడు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం ఆ ఊసే ఎత్తకుండా కాలయాపన చేయడాన్ని తెలంగాణ ప్రభుత్వం ఖండిస్తున్నది. ఇటీవల యుద్ధం కారణంగా ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన మన వైద్య విద్యార్థులకు ఎదురైన దుస్థితి మనకు తెలుసన్నారు. వీరంతా మన దేశంలోనే వైద్యవిద్య కొనసాగించే విధంగా ఏర్పాట్లు చేయాలని ప్రధానమంత్రికి నేను స్వయంగా లేఖ రాశాను. మన రాష్ట్ర విద్యార్థుల వైద్యవిద్యకు అయ్యే ఖర్చును భరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందనీ తెలియజేశాను. కానీ, కేంద్రం నుంచి దీనికి ప్రతిస్పందన రాలేదు. రాష్ట్ర ప్రభుత్వ విన్నపం బధిర శంఖారావంగా మిగిలిపోవడం విషాదం. ఈ విషయంలో కేంద్రం ఉదాసీనతను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఆక్షేపిస్తున్నదని అన్నారు. తెలంగాణ రైతాంగం పండించిన పంటను కొనుగోలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. అసమర్థతతో చేతులెత్తేసింది. తెలంగాణలో రైతులు పండించిన ప్రతి వడ్ల గింజనూ కేంద్రప్రభుత్వం కొనుగోలు చేయాలని నాతో సహా ప్రజాప్రతినిధులందరం కలిసి ధర్నా చేసినం. అయినా ఫలితం లేకపోవడంతో శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలసి ఢిల్లీలో ఒకరోజు జరిపిన నిరశన దీక్షలో నేను స్వయంగా పాల్గొన్నాను. భారతీయ కిసాన్ యూనియన్ నేత రాకేశ్ టికాయత్ కూడా మనకు మద్దతుగా ఈ దీక్షలో పాల్గొన్నారు. ధాన్యం సేకరణపై 24 గంటల్లో ఓ నిర్ణయం తీసుకోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తే సానుకూలంగా జవాబు రాలేదు. స్పందన లేదని అన్నారు. తెలంగాణ ప్రజలు నూకలు తినాలని ఓ కేంద్రమంత్రి అవహేళనగా మాట్లాడిండు. ఇంతకన్నా దురహంకారం మరేమైనా ఉంటుందా? ఈ వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల హృదయాలను తీవ్రంగా గాయపరిచాయి' అని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో రైతులు భిక్షగాళ్లు కాదు. దేశవ్యాప్తంగా ధాన్యం కొనుగోలుకు ఒకే విధానం ఉండాలి. లేకపోతే రైతులు రోడ్లపైకి వస్తారు. ఎవరితోనైనా పెట్టుకోండి కానీ, రైతులతో పెట్టుకోవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని మరోసారి హెచ్చరిస్తున్నాను. కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ, రైతులతో చెలగాటమాడే ధోరణిని ఇకనైనా మానుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.కేంద్రం మొండి చెయ్యి చూపినా మన రైతాంగాన్ని ఆదుకోవడం, వారి పంటలకు గిట్టుబాటు ధరలు లభించేలా చూడటం విధ్యుక్త ధర్మంగా భావించి, రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వమే నడుం బిగించింది. ధాన్యం దిగుబడి, కొనుగోళ్ళలో తెలంగాణ రాష్ట్రం కనీవినీ ఎరుగని ప్రగతిని సాధించింది. కేంద్రం సహకరించినా, సహకరించకున్నా రైతన్నలకు రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా పూర్తి అండదండలు అందిస్తుందని మరోసారి నేను భరోసా ఇస్తున్నాను అన్నారు. ప్రపంచ దేశాలు అనేక సంఘర్షణలు, పోరాటాల పర్యవసానంగా రాచరిక, నియంతృత్వ దశలను ఇప్పటివరకూ కేంద్రంలో గద్దెనెక్కిన ప్రభుత్వాలన్నీ, రాజ్యాంగ స్ఫూర్తిని మంటగలుపుతూ రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని కాలరాశాయి. అధికారాలను నిస్సిగ్గుగా హరించాయి. భారత రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్ కేంద్రం పరిధిలోని అధికారాలనూ, రాష్ట్రాల పరిధిలోని అధికారాలనూ స్పష్టంగా నిర్వచించింది. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితా అనే మూడు జాబితాలను నిర్దేశించింది. దేశాన్ని పాలించిన అన్ని ప్రభుత్వాలూ రాష్ట్ర జాబితాలోని వివిధ అంశాలను క్రమంగా ఉమ్మడి జాబితాలోకి లాగేసుకున్నాయి. కాలం గడుస్తున్నకొద్దీ ఉమ్మడి జాబితా పెరుగుతున్నది. రాష్ట్ర జాబితా తరుగుతున్నది. రాజ్యాంగం పేర్కొన్న స్వయం ప్రతిపత్తి నామావశిష్టమైపోతున్నది. గతంలో కేంద్ర ప్రభుత్వాలే ఏర్పాటు చేసిన సర్కారియా, పూంఛ్ కమిషన్లు రాష్ట్రాల హక్కులను పరిరక్షించేందుకు పలు సూచనలు చేశాయి. కానీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన అన్ని ప్రభుత్వాలూ ఈ కమిషన్ల నివేదికలను బుట్ట దాఖలు చేశాయి. ఇప్పటి వరకూ దేశాన్ని ఏలిన ఈ ప్రభుత్వాలు అనుసరించిన ధోరణులు ప్రజాస్వామ్య వ్యవస్థకు ఏరకం గానూ మంచి చేయజాలకపోగా, దేశ ప్రజలు ఆశిస్తున్న అభివృద్ధికి, వికాసానికి తీవ్ర అవరోధాలుగా మారాయి. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం 'బలమైన కేంద్రం ? బలహీనమైన రాష్ట్రాలు అనే కుట్రపూరితమైన, పనికిమాలిన సిద్ధాంతాన్ని ప్రాతిపదికగా చేసుకొన్నది. అందుకే ఈ ప్రభుత్వ హయాంలో రాష్ట్రాల హక్కుల హననం పరాకాష్టకు చేరుకున్నది. కూచున్న కొమ్మను నరుక్కున్నట్టుగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను ఆర్థికంగా బలహీనపరిచే కుతంత్రాలకు పాల్పడుతున్నదని మండిపడ్డారు. రాష్ట్రాలకు రావాల్సిన వాటాను ఎగ్గొట్టేందుకు పన్నులను సెస్సుల రూపంలోకి మార్చి కేంద్రం వసూలు చేస్తున్నదని, రాష్ట్రాల వాటాగా రావాల్సిన లక్షలాది కోట్ల రూపాయలను కేంద్రం నిస్సిగ్గుగా హరిస్తోం దన్నారు. ఃరాష్ట్రాల ఆర్థిక స్వేచ్ఛను దెబ్బతీస్తూ నిరంకుశంగా రకరకాల ఆంక్షలు విధిస్తుందని ఆరోపించారు. 'ఎఫ్‌ఆర్‌బీఎం చట్టం నిబంధనలను రాష్ట్రాలు విధిగా పాటించాలని శాసిస్తున్న ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం, తను మాత్రం ఏ నియమాలకూ కట్టుబడకుండా విచ్చలవిడిగా అప్పులు చేస్తున్నదని దుయ్యబట్టారు. రుణాలు, పెట్టుబడి వ్యయాలు ఎఫ్‌ఆర్‌బీఎం పరిమితులకు లోబడే నిర్వహిస్తూ, ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలకు కేంద్రం వైఖరి గుదిబండలా తయారైంది. కేంద్రం వెంటనే పునరాలోచించాలని రాష్ట్రాలపై విధిస్తున్న ఆర్థిక ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని, రాష్ట్రాల హక్కుల హననాన్ని ఇకనుంచైనా మానుకోవాలని

# చార్మినార్ వద్ద నామజ్ కోసం సంతకాల సేకరణా?



(మొదటి పేజి తరువాయి) ప్రజలు కూడా కోరుకుంటున్నారని తెలిపారు. జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లోకి ప్రభుత్వం దిగజారిపోయిందని విమర్శలు గుప్పించారు. 60 ఏళ్ళల్లో కాంగ్రెస్ సాధించిన దానికంటే.. ఎనిమిదేళ్ళల్లో మోదీ రెట్టింపు అభివృద్ధి చేశారని చెప్పుకొచ్చారు. సీఎం కేసీఆర్ రైతు ద్రోహి అని... సీఎం మూర్ఖత్వంతో కనీస మద్దతు ధర కూడా రావటం లేదని ఆయన మండిపడ్డారు. మోదీ ప్రభుత్వం రైతులను రాజులను చేస్తే.. కేసీఆర్ బికారులుగా మార్చారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం భవిష్యత్‌లో ఉంటుందో.. పోతోందో నమ్మకం లేదని తెలిపారు. డబుల్ బెడ్రూం ఇళ్ళ విషయంలో కేసీఆర్ సర్కార్ పేదలను మోసం చేసిందని ఆరోపించారు. ఎనిమిదేళ్ళల్లో పది వేల మందికి కూడా కేసీఆర్ ప్రభుత్వం ఇళ్ళు ఇవ్వలేకపోయిందన్నారు. రైతుబంధు ఇచ్చి.. రైతులకు అందాల్సిన అన్ని పథకాలను కేసీఆర్ బంద్ చేశారని అన్నారు. ఫసల్ బీమా యోజన పథకాన్ని కేసీఆర్ సర్కార్ నీరు గార్చిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. తెలంగాణలో కేసీఆర్ మాత్రమే వ్యవసాయం చేసి కోటీశ్వరుడు అయ్యారన్నారు. 2014కు ముందు కుంభకోణాల్లో కాంగ్రెస్ రికార్డులు సృష్టించిందన్నారు. మహిళల కోసం మరుగుదొడ్లు నిర్మించిన ఘనత మోదీ సర్కార్ దే అని చెప్పారు. అయోధ్య రామమందిరం నిర్మాణంతో హిందువుల కలను సాకారం చేసిన నేత మోదీ అని కొనియాడారు. కోవిడ్ నుంచి భారతదేశాన్ని కాపాడిన గొప్ప వ్యక్తి ప్రధాని అని తెలిపారు. జూన్ 14 వరకు మోదీ సుపరిపాలనపై వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వ్యాక్సిన్ కోసం ఇతరదేశాలు ప్రధాని మోదీకి విజ్ఞప్తులు పంపుతున్నాయని బండి సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే భాగ్యలక్ష్మి దేవాలయం మీద చేయి వేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సవాల్ విసిరారు. కాంగ్రెస్, ఎంఐఎం, టీఆర్ఎస్ కలిసి డ్రామాలు చేస్తున్నాయన్నారు. భాగ్యలక్ష్మీ దేవాలయం లేదనేవాడు మూర్ఖుడని మండిపడ్డారు. అమ్మవారి శక్తిని తాము.. గుర్తించాము కాబట్టే.. ఇప్పుడు మసీదు గుర్తొచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ నేతల సంతకాల సేకరణను ముస్లిం సమాజం కూడా హర్షించదన్నారు. చార్మినార్‌ను తొలగించాలని తాము ఎప్పుడూ చెప్పలేదని బండి సంజయ్ స్పష్టం చేశారు. చార్మినార్‌పై నమాజ్‌కు అనుమతించాలని చేపట్టిన సంతకాల సేకరణపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భాగ్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకుంటేనే నమాజ్ గుర్తుకు వచ్చిందా అని నిలదీశారు. పాతబస్తీని ఎంఐఎం కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ రషీద్ ఖాన్ చార్మినార్‌పై నమాజ్‌కు అనుమతించాలని చేపట్టిన సంతకాల సేకరణపై తీవ్రస్థాయిలో ఆయన స్పందించారు. భాగ్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకుంటేనే నమాజ్ గుర్తుకు వచ్చిందా అని నిలదీశారు. అంతకు ముందు నమాజ్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ముస్లిం మేధావి వర్గం ఆలోచించాలని మేం విజ్ఞప్తి చేస్తున్నాం. ఎంఐఎం పార్టీ ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నది. ఓల్ట్ సిటీ న్యూ సిటీ ఎందుకైతలేదు. గోకుల్ చాట్, సాయిబాబా టెంపుల్, లుంబినీ పార్కులో బాంబులు పేల్చింది ఎవరు? దేశంలో ఏ సంఘటన జరిగినా ఓల్ట్ సిటీ పేరు ఎందుకు వస్తోందన్నారు. చార్మినార్‌ను తొలగించాలని తామెప్పుడూ చెప్పలేదని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ సంతకాల సేకరణను ముస్లిం సమాజం కూడా క్షమించదన్నారు. కాంగ్రెస్, ఎంఐఎం, తెరాస కలిసి డ్రామాలాడుతున్నాయని ఆయన మండిపడ్డారు. పాతబస్తీ యువతకు పాస్‌పోర్టు ఎందుకు రావడం లేదన్నారు. ఇరుకు రోడ్లలో ఎన్నో ఏళ్లుగా ఎందుకు మగ్గుతున్నారని రషీద్‌ఖాన్‌కు పలు ప్రశ్నలు సంధించారు. పాతబస్తీకి మెట్రో రైలు ఎందుకు రాదని బండి సంజయ్ నిలదీశారు.

# శ్రీకాంతాచారి ఆత్మహత్య చేసుకున్న రోజే ఆవిర్భావోత్సవం

(మొదటి పేజి తరువాయి) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించాలని డిమాండ్ చేశారు. అమర వీరుల కుటుంబాలకు ఉచిత విద్య, వైద్యం అందిస్తామన్నారు. 1200 మంది అమరవీరులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రజాశాంతి పార్టీ ప్రజల కోసం ఉందని, వారి కోసం పోరాటం చేస్తామని కేఏ పాల్ స్పష్టం చేశారు. శ్రీకాంతాచారి అమరుడైన 2009 డిసెంబరు 3వ తేదీయే.. సిసలైన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమన్నారు. ఇప్పటినుంచి ఆ రోజునే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంగా జరుపుకోవాలని తెలంగాణ ప్రజలను కోరారు. ఈ ఏడాది డిసెంబరు 3న శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ప్రజాశాంతి పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. తెలంగాణ అమరుల కుటుంబాల కోసం ఉచిత విద్య, వైద్య సేవలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పెద్ద నేతలు నాకు సపోర్ట్ చేస్తున్నారు. వాళ్ల సహకారంతో తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి చేస్తానని కేఏ పాల్ వ్యాఖ్యానించారు. తెలంగాణలో నిరుద్యోగులు, రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దని, ప్రజాశాంతి పార్టీ అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ప్రజాశాంతి పార్టీకి ఓటు వేయాలని కోరారు. తెలంగాణ కోసం కేసీఆర్ కుటుంబం నుంచి ఒక్కరు కూడా బలిదానం చేసుకోలేదని పేర్కొన్నారు. ఈసందర్భంగా శ్రీకాంతాచారి తండ్రి వెంకటాచారి మాట్లాడుతూ.. అమరుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం మర్చిపోయిందన్నారు. ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో శ్రీకాంతా చారి జయంతి, వర్ధంతులు జరపాలని కోరారు. రాష్ట్ర ప్రజల కోసం మరోసారి ఉద్యమం చేస్తామని.. ప్రజలకు న్యాయం జరిగినప్పుడే అమరవీరుల ఆత్మకు శాంతి చేకూరుతుందని వెంకటాచారి అన్నారు.

# తెలంగాణకు గులాబీ చీడ పట్టింది

(మొదటి పేజి తరువాయి) తరిమికొట్టాలని రేవంత్‌రెడ్డి కోరారు. రైతు ఆత్మహత్యలులేని, యువతకు ఉపాధి కల్పించే తెలంగాణ.. కాంగ్రెస్ స్వప్నమని తెలిపారు. సకల జనుల జీవితాల్లో వెలుగులు నింపే తెలంగాణ కోసం విశ్రమించకుండా శ్రమిస్తామని రేవంత్ స్పష్టం చేశారు. వందల మంది త్యాగాల సాక్షిగా రాష్ట్రాన్ని సాధించుకున్నాం. స్వపరిపాలన సుపరిపాలన అవుతుందని ఆశించిన తెలంగాణకు గులాబీ చీడ పట్టుకుంది. ఎనిమిదేళ్ల తెరాస పాలనలో ప్రతి ఒక్కరికీ ఏడుపే మిగిలింది. అమరుల త్యాగాలకు విలువ లేకుండా విధ్వంస పాలన సాగిస్తున్న గులాబీ చీడను తెలంగాణ నుంచి తరిమి కొట్టాలి. రైతు ఆత్మహత్యలు లేని, యువతకు ఉపాధి కల్పించి సకల జనుల జీవితాల్లో వెలుగులు నింపే తెలంగాణ.. కాంగ్రెస్ పార్టీ స్వప్నం. ఇందు కోసం పార్టీ విశ్రమించకుండా శ్రమిస్తుందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# గుంతల మయంగా మారిన నర్సింగ్ నుండి పెద్దశంకరంపేట రోడ్డు



గుంతలమయమైన రహదారులు

పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు

అవస్థలు పడుతున్న ప్రజలు

**మెదక్, జూన్ 2 (అక్షర వెలుగు):** మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గ టేక్మాల్ మండలంలోని గుంతల రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనాదారులు నరకయాతన పడుతు ఉన్నారు. ప్రభుత్వం రోడ్లకు నిధులు మంజూరు చేయడంలో ఆలస్యం వహిస్తోంది. దీంతో గ్రామీణ రోడ్లకు పట్టిన గ్రహణం వీడడం లేదని, అధికారులు తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. మూడు మండలాలను కలుపుతూ పోతున్న ప్రధాన రహదారి ఏళ్లు గడుస్తున్నా. కనీస మరమ్మ తులకు నోచుకోవడం లేదు.ఈ ప్రధాన రహదారి అధ్వానంగా మారింది.బొడగట్టు వద్ద గుంతల్లో నిలిచిన నీరు ఆ అడుగడుగునా గుంతలు ఉన్నాయి. వర్షాకాలం కావడంతో మట్టి రోడ్డుపై కనీసం పాదచారులు కూడా నడవలేని దుస్థితి ఏర్పడింది. ఆ మట్టంతా ఎగుడుదిగుడుగా మారడంతో వర్షం తో నీరు గుంతల్లో నిండడంతో లోతు తెలియక ప్రామాదాలు నిత్యం సంభవిస్తున్నాయి. షాబాద్, ఏలు పేట, వేల్పుగొండ, సూరంపల్లి, కమ్మరి కత్త, సీఎం తండా, బోడగట్టు, గ్రామాల ప్రజలు తమ నిత్యావసర సరుకుల కోసం సదురు శంకరంపేటకు వెళ్తుంటారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వేల్పుగొండ గ్రామం నుంచి బోడగట్టు బ్రిడ్జి వరకు సుమారు 5 కిలోమీటర్ల దూరంలో రోడ్డుభారీ గుంతలమయంగా మారింది. గతంలో రోడ్డు బాగున్నప్పుడు రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే 108 సిబ్బంది కి ఫోన్ చేస్తే అందుబాటులో ఉండేవి. కానీ ఇటీవల పలుమార్లు యాక్సిడెంట్లు జరుగుతున్న, మరియు గర్భిణీస్త్రీలకు కాన్పు సమయంలో కూడా ఒక్క అంబులెన్స్ కూడా అందుబాటులోకి రావడం లేదు. దీనికి ప్రధానమైన కారణం శంకరంపేట్ నుండి నార్సింగ్ వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారింది. నర్సింగ్ నుండి శంకరంపేట్ మీదుగా వెళ్లే ప్రభుత్వ ఉద్యోగస్తులు కూడా తమ ప్రాణాలకు సైతం గుప్పెట్లో పెట్టుకొని ఈ గుంతల రోడ్డుపై ప్రయాణిస్తున్నారు. సుమారు ఏడు గ్రామాల రోడ్డుకు మరమ్మతు చేస్తామని తవ్వి వదిలేసి సుమా రుగా 8 ఏళ్లు గడుస్తున్నా.. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు ప్రజాప్రతినిధులు ఉన్నత అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లిన ఏ ఒక్క అధికారి కూడా ఇప్పటివరకు స్పందించలేదు. కావున పై అధికారులు వెంటనే స్పందించి రోడ్డును బాగు చేయాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

### ఎస్.పి. రోహిణి ప్రియదర్శి ఐ.పి.యెస్



**మెదక్, జూన్ 2 (అక్షర వెలుగు):** సంధర్భంగా మెదక్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్.పి. రోహిణి ప్రియదర్శి ఐ.పి.యెస్ తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూలమాల వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు మెదక్ జిల్లా పోలీసు కార్యాలయం తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా మెదక్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్.పి. రోహిణి ప్రియదర్శి ఐ.పి.యెస్ తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూలమాల వేసి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేసారు. అనంతరం జిల్లా ఎస్.పి. మాట్లాడుతూ.... తెలంగాణా అమరవీరుల త్యాగ పలితంగా తెలంగాణా రాష్ట్రం ఏర్పాటైందని, ఎంతో మంది గొప్ప, గొప్ప వ్యక్తులు తమ ప్రాణాలను సహితం లెక్క చేయకుండా తెలంగాణా రాష్ట్ర సాధనకు అలుపెరుగని కృషి చేసారని అన్నారు. అదేవిదంగా పోలీసు శాఖ లో పనిచేసే ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది తమ వంతు బాధ్యతగా ప్రజా రక్షణే కర్తవ్యంగా.. ప్రజల సేవయే ధ్యేయంగా పనిచేస్తు తెలంగాణ పోలీసు సేవలను ప్రజలకు మరింతగా అందించి తెలంగాణ పోలీసుకు మరియు జిల్లా పోలీస్ శాఖకు మరింతగా మంచి పేరు వచ్చేవిధంగా పనిచేయాలని అన్నారు, అదేవిధంగా కలిసి కట్టుగా పనిచేసి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని సిబ్బందికి సూచించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి.తో పాటు, జిల్లా అదనపు ఎస్.పి.డా.బి.బాలస్వామి ఐ.పి.ఎస్, మెదక్ డి.యెస్.పి.సైదులు, ఏ.ఆర్ డి.యెస్.పి శ్రీనివాస్, ఎస్.బి. సి.ఐ.నవీన్ బాబు, సి.ఐ గోపీనాథ్ గారు,ఆర్.ఐ. నాగేశ్వర్ రావ్, ఎస్.బి. ఎస్.ఐ.సందీప్ రెడ్డి, డి.పి.ఓ. సిబ్బంది, ఎస్.బి. సిబ్బంది, డి.సి.ఆర్.బి. సిబ్బంది మరియు ఐ.టి. కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అందోల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

### ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



**అందోల్, జూన్ 2 (అక్షర వెలుగు):** అందోల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ గారు పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు. ఎంతోమంది తమ జీవితాలను, సర్వస్వాన్ని అర్పించి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా తమ ప్రాణాలను సహితం అర్పించిన అమవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నీళ్లు, నియామకాలు, నీదులు, ఆత్మగౌరవం లక్ష్యంగా ఏర్పాటు జరిగింది. ఐటి రంగంలో, పారిశ్రామిక రంగంలో, ప్రభుత్వ రంగంలో కొన్ని లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తుంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. దేశానికే ఆదర్శంగా నిలిచింది తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం దేశంలో ఏదైనా రాష్ట్రం అభివృద్ధి పర్చాలి అంటే తెలంగాణాను నమునగా తీసుకుంటున్నారు. తొమ్మిది సంత్సరాల పసికూన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నిరంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది ఉద్యోగ కల్పనలో ముందుంది. రాష్ట్రంలో నీళు పుష్కలంగా ఉన్నప్పటికీ వినియోగించడంలో గత ప్రభుత్వాలు విఫలం అయ్యాయి కేసీఆర్ గారి ముందు చూపుతో రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు కృషి చేస్తున్నారు అందుకు ఉదాహరణ మా అందోల్ నియోజకవర్గం 2లక్షల ఎకరాలకు నిరందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసారు. గ్రామాభివృద్ధి ఎలా ఉండాలో దేశానికి ఒక నమూనా గా అందించారు మన కేసీఆర్ తొమ్మిది సంత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని గణనీయంగా అభివృద్ధి పర్చారు ఇలాంటి నాయకత్వమే దేశానికి కూడ కావాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారు. స్వాతంత్ర్యం ఏర్పడిన 70సంత్సరాలు గడించిన దేశంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటన్నిటినీ అధికమించాలంటే మన కేసీఆర్ గారితోనే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు నారాయణ, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లికార్జున్ గుప్తా, ఎంపీపీ బాలయ్య, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షులు వర్గల్ అశోక్, అందోల్ మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మీ కాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రవీణ్, సీనియర్ నాయకులు రామ గౌడ్, టౌన్ మాజీ అధ్యక్షులు చాపల వెంకటేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం, కౌన్స్ లర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారుడు టిఆర్ఎస్ జిల్లా యువత కార్యదర్శి



**అందోల్, జూన్ 2 (అక్షర వెలుగు):** నియోజకవర్గం టేక్మాల్ మండలంలో తెలంగాణ ఉద్యమ కారుడు టిఆర్ఎస్ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్ జన్మదిన వేడుకలు టేక్మాల్ జయ శంకర్ సార్ విగ్రహం వద్ద కేక్ కటింగ్ మండల నాయకుల సమేక్షం ఘనంగా జరిగినవి తెలంగాణ ఉద్యమంలో ప్రాంతాలకు సైతం లెక్కచేయకుండా ఉద్యమన్ని కొనసాగించారు తెలంగాణ కోసం జైలు జీవితాన్ని సైతం తెలంగాణ కోసం అనుభవించినరు అందుకు తన పుట్టినరోజు తెలంగాణ ఆవిర్భావం ఒకేరోజు రావడం చాలా సంతోశంగా ఉంది అని భాస్కర్ అన్నారు అందరూ కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్ప. MPP చింత స్వప్న రవి. టేక్మాల్ సర్పంచ్ నాయికోటి సుప్రజ.కోపరేట్ చేర్మెన్ యస్వంత్ రెడ్డి. జిల్లా కోపషన్ సభ్యులు యూసుఫ్.మాజి zptc ముక్తర్ మాజీ ఎంపీటీసీ సిద్దయ్య, మండల TRS ప్రధాన కార్యదర్శి అవినాష్, మాజీక సలీం, సర్పంచ్ లు సంగన్న, లచగౌడ్, భసంతరావ్, సాదుకిషన్, రావ్, సలోవీద్దీన్, బాలకృష్ణ, సాయిబాబా, కిష్టయ్య, మహేందర్, మలేష్, భాగాన్ని బాజారాము, సర్దార్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు

### రమావత్ సర్దార్



**మెదక్, జూన్ 2 (అక్షర వెలుగు):** మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రామవత్ సర్దార్ మాట్లాడుతూ మన మనుగడ కోసం మన హక్కుల కోసం ప్రాంతీయ ఆత్మగౌరవం కోసం మన భాష యాస కోసం మన నీళ్లు నిధుల కోసం మన కూడు గూడు కోసం బాధితురాల సుఖ సంతోషాల కోసం మన కోలువుల కోసం నా తెలంగాణ!!! కోటి రతనాల వీణ !!!! అనే మాట కోసం యువకులు , విద్యార్థులు , విద్యావేత్తలు , శ్రామికులు , పెద్ద ఎత్తున మద్దతు తెలపగా సకల జనులు సమ్మే, వెంటనే అడుగడుగున జయశంకరుని మార్గదర్శకత్వంలో కల్వకుంట్ల చంద్రశేఖరరావు పోరాట ఆమరణ నిరాహార దీక్షతో యావత్ భారతదేశ దృష్టిని తెలంగాణ వైపు మాల్చుకొని అమరవీరుల త్యగపలం వల్లే తెలంగాణ సాధించుకున్నామని. మన తెలంగాణ కోసం తెలంగాణ , భావితరాల కోసం ఎన్నో అవమానాలను బరిస్తు తెలంగాణ ఆత్మగౌరవ ఉద్యమమే ఊపిరిగా మన కల సకారం కావడంతో అసువులు బాసిన అమర వీరులను తెలంగాణ రాష్ట్రం సుఖసంతోషాలకు నెలవని, శాంతి సౌభ్రాతృత్వాల నిది అని, ప్రపంచానికి చాటుదమన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరికీ ఈరోజు పండుగ రోజు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తరువాత అనేక పథకాలతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందు స్థానంలో ఉందని ఆయన కోనియాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళితుల అందరికీ దళిత బందు, వస్తుందని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. ఉద్యమానికి ఊపిరి పోసి మనకు స్వేచ్చను అందించిన త్యాగమూర్తులను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ,టేక్మాల్ మండల ప్రజలకు చంద్రు తండా గ్రామ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కల్యాణ లక్ష్మీ / షాది ముభారక్ చెక్కులు పంపిణీ చంటి క్రాంతి కిరణ్




**సంగారెడ్డి, జూన్ 2 (అక్షర వెలుగు):** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజక వర్గంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమరవీరుల కుటుంబాలను సన్మానించిన ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సంవం అంటే తెలంగాణ ప్రజలకు పండుగ రోజు ఇలాంటి పండుగ రోజు తెలంగాణ రాష్ట్రంలో గొప్ప పథకమైన కల్యాణ లక్ష్మీ / షాది ముభారక్ చెక్కులు పంపిణీ చేయడం నా అదృష్టాంగ భావిస్తున్న చెక్కులు పంపిణీ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు. నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిది అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వారికి ఆర్థిక సహాయం చేస్తున్నారు. గతంలో ముఖ్యమంత్రి నిధి అంటే ఈ నియోజకవర్గంలో తెల్వదు గత పాలకులు కనీసం సహాయం చేద్దామనే పాపాన పోలేదు. డి ఎల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో అందోల్ ఉమ్మడి పుల్కల్ వట్ పల్లి మరియు మునిపల్లి మండలాల కు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణి చేసిన అందోల్ శాసన సభ్యులు శ్రీ చంటి క్రాంతి కిరణ్. కె సి ఆర్ ముఖ్య మంత్రి అయినా తరువాత రాష్ట్రం లో పలు రకాల సంక్షేమ పథకాలు అమలు చేశారని,తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అంటే తెలంగాణ ప్రజలకు పండగ రోజు అని, తెలంగాణ రాష్ట్ర సాధన లో భాగంగా తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి స్వరాష్ట్ర కాంక్షను తెలంగాణ ప్రజల చిరకాల కోరికను సాకారం చేశారని, తెలంగాణ రాకముందు అడ పిల్లల పెళ్లి అంటే తల్లిదండ్రులకు భారంగా ఉండేదని, మన రాష్ట్రం ఏర్పడ్డాక మన గౌరవ ముఖ్యమంత్రి గారు అడ పిల్లల తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను దృష్టి లో ఉంచుకొని వారికి ఆర్థిక భరోసాను కల్పించడానికి గాను కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని, ఎవరి కుటుంబం లో నైనా ఆడ పిల్ల పుడితే భారంగా భావించవద్దని ఈ సందర్భంగా వారు తల్లి దండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జోగిపేట పట్టణానికి సంబంధించిన అమరవీరులు రవీందర్ రాజు మరియు కే సి రాజు కుటుంబాన్ని శాలువా తో సన్మానించి కల్యాణ లక్ష్మి మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందోల్ ఉమ్మడి పుల్కల్ వట్ పల్లి మరియు మునిపల్లి మండలాల కు చెందిన లబ్ధిదారులకు పంపిణి చేయడం జరిగింది.

# క్రీడా మైదానాన్ని ప్రారంభించిన మంచాల జడ్పిటిసి నిత్య నిరంజన్



**ఇబ్రహీంపట్నం జూన్ 2 (అక్షర వెలుగు):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం ఆగపల్లి గ్రామం లో క్రీడామైదానం పనులు ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంచాల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి, ఎంపీపీ నర్మద, స్థానిక సర్పంచ్ గోసుల జంగయ్య యాదవ్, మండల కో ఆప్షన్ సభ్యులు వాజిద్, ఉప సర్పంచ్ రఫిక్, తాళ్లపల్లి గూడా ఎంపీటీసీ సుకన్య, అధికారులు ఎమ్మార్వో అనిత, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో తేజ్ సింగ్, పంచాయతీ సెక్రెటరీ అనిల్ గౌడ్, వార్డు మెంబర్లు శ్రీనివాస్, బాలకృష్ణ, యాదమ్మ, పద్మ, ప్రేమ లత, శ్రీలక్ష్మి, యాదయ్య, రాధమ్మ, మరియు నాయకులు ధనంజయ, రాజు, రవి, మహేందర్, గ్రామ పెద్దలు, యువకులు, ఎం ఎన్ ఆర్ యువసేన సభ్యులు, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారికంగా కేంద్రం ఆవిర్భావ వేడుకలు



(మొదటి పేజి తరువాయి) కేంద్రం నిర్వహిస్తోందని చెప్పారు. కేంద్ర మంత్రులు స్వయంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. ఈ మధ్యనే సిక్కిం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించామని, తెలంగాణ ఏర్పడి 8 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జరిపే ఈ వేడుకలు తెలంగాణ అమరవీరులకు అంకితమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో బీజేపీ కీలక పాత్ర పోషించిందని, 168 మంది ఎంపీలు తెలంగాణ కోసం ఓటు వేశారని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో, మౌలిక వసతుల కల్పనలో కేంద్రం తోడ్పాటునందిస్తోందని, పూర్తి మద్దతు కొనసాగుతుందని చెప్పారు. గురువారం సాయంత్రం 6.30 గంటలకు అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో తెలంగాణ అవతరణ దినోత్సవాలను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారని, ఇతర కేంద్ర మంత్రులు, తెలుగు, తెలంగాణ ప్రజలు కూడా పాల్గొంటున్నారని తెలిపారు. తెలంగాణ కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ఉంటాయని, తెలంగాణ వంటకాలతో భోజనాలను కూడా ఏర్పాటు చేశామని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# తెలంగాణ పట్ల బిజెపి క్షుద్ర రాజకీయాలు



(మొదటి పేజి తరువాయి) కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. తల్లిని చంపి బిడ్డను బతికించారంటూ తెలంగాణ పై విషం కక్కిన ప్రధాని మోదీ ఇయ్యాల బిడ్డ బర్త్‌డే చేయడంలో ఆంతర్యం ఏంటని సూటిగా ప్రశ్నించారు. ఇన్నాళ్లకు బీజేపీకి తెలంగాణ ఆవిర్భావదినం గుర్తుకు రావడం తెలంగాణ ప్రజలకు ఆశ్చర్య కలిగిస్తుందన్నారు. తెలంగాణ పై నిత్యం విషం కక్కుతున్న మోదీ మంత్రివర్గంలోని కీలక మంత్రి అమిత్ షా ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనడాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. విభజన హామీలు నెరవేర్చడం లో విఫలమైన బీజేపీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరపడం ఒక డ్రామా అని మండిపడ్డారు. జాతీయ సమావేశాల్లో తెలంగాణకు ఎం చేసిందో స్పష్టం చెయ్యాలి. హైదరాబాద్ లో 24 గంటలు కరెంటు ,పుష్కలంగా నీళ్లు ఉండటం వల్లనే బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలు ఇక్కడ నిర్వహిస్తున్నారని మంత్రి స్పష్టం చేశారు. సమావేశాలకు వచ్చిన బీజేపీ పాలిత ముఖ్యమంత్రులు ఇక్కడ అభివృద్ధిని చూసి నేర్చుకొని పోతే మంచిదని హితవు పలికారు. ఎనిమిదేండ్ల క్రితం తెలంగాణాలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు గుజరాత్‌లో ఉన్నాయి. సీఎం కేసీఆర్ ఢిల్లీ కి వస్తున్నాడానే బీజేపీ అగ్ర నాయకత్వం మొత్తం ఉలిక్కిపడి హైదరాబాద్ వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విభజన హామీలు నెరవేర్చడంలో విఫలమైన బీజేపీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరపడం ఒక డ్రామా అని వ్యాఖ్యానించారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

(మొదటి పేజి తరువాయి) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తెలంగాణ ప్రజలకు శ్శుకాంక్షలు తెలిపారు, అలాగే తెలంగాణ ఎలక్షన్ ఇంచార్జి అడ్వకేట్ సోమనాథ్ భార్తి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర సాధనలో అమరులైన వారి కుటుంబ సభ్యులను పిలిచి సత్కరించుకోవడం జరిగినది, ఉమ్మడి మెదక్ జిల్లా జహీరాబాద్ పట్టణానికి చెందిన అమరుడు లక్ష్మణ్ యాదవ్ తండ్రిని రాష్ట్ర పార్టీ చైర్ పర్సన్ ఇందిరా శోభన్ ఘనంగా సత్కరించారు, నిజామాబాద్ జిల్లా నుంచి మాజీ ఎంపిటిసి శేఖర్ ఇతరులతో కలిసి పెద్ద సంఖ్యలో చేరారు. ముషీరాబాద్, కొడంగల్, పరిగి నుండి కూడా ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు రాష్ట్ర కార్యాలయం నుండి ఇందిరా శోభన్ నాయకత్వంలో రాష్ట్ర నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున గన్ పార్కు వద్ద గల అమరవీరుల స్తూపం దగ్గరికి ర్యాలీగా తరలివెళ్లారు అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతిని నిరంకుశత్వం పాలనను పాలనను అంతం చేస్తామని ప్రమాణం చేశారు. తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ ఫోటో ప్రభుత్వం ఇచ్చిన యాడ్ లో ఎక్కడా లేదు మీరిచ్చే గౌరవం ఇదా అమరుల త్యాగాలను అవమానించిన కేసీఆర్ ఇందిరా శోభన్ మాట్లాడుతూ దశాబ్దాల పోరాట ఫలితంగ , వేల కుటుంబాల త్యాగాల ఫలితంగా, నీళ్ళు, నిధులు,నియామకాలు ప్రధాన సమస్యలుగా రాష్ట్ర సాధన ఒక్కటే సమస్యలకు పరిష్కారమని పొరాడి సాధించింది.తెలంగాణ రాష్ట్రము, అయితే భౌగోలికముగా పరముగా, రాజకీయ పరంగా, సంస్కృతి పరముగా విముక్తి సాధించిన తెలంగాణ ప్రజల సంతోషము కొద్ది రోజులలో అవిరైనది, బలిదానాలతో సాధించిన రాష్ట్రం ఒక కేసీఆర్ కుటుంబానికి మాత్రమే సకలం అందాయి. నీళ్లు కల్వకుంట్ల ఫామ్ హౌస్ కి, కాళేశ్వరం నిధులు కరప్షన్ రాజా కుటుంబానికి చేరినవి. నియామకాలు కూడా కల్వకుంట్ల కుటుంబానికి రాజకీయ నియామకాలు అయినవి. గురు వారం ఉద్యమ ద్రోహుల అంతా రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రులు ఎమ్మెల్యేల పదవులు ఏలగ పెడుతుంటే ఉద్యమకారులంతా చెట్టుకొకడు పుట్టకొకడు తిరగాల్సిన పరిస్థితి కల్పించిన తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్, సబ్బండ వర్గాల బలిదానాలతో ఏర్పడ్డ రాష్ట్రం సామాజిక తెలంగాణగా ఏర్పడుతుందని అనుకుంటే దొరల తెలంగాణ రాష్ట్రం ఏర్పడిదని విమర్శించారు, తెల్ల ఏనుగు కాలేశ్వరం కమిషన్లు, మిషన్ భగీరథ కమిషన్లు, మిషన్ కాకతీయ కమిషన్లు మీ కుటుంబానికి, మీ మిత్రులకు.. అప్పులు, ఆత్మహత్యలు తెలంగాణ రాష్ట్ర ప్రజలకా కేసీఆర్ అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని బీర్ల తెలంగాణ బార్ల తెలంగాణ అప్పుల తెలంగాణ ఆత్మహత్యల తెలంగాణగా మార్చారు. కేంద్రములో అధికారంలో ఉన్న బిజెపి ఎనిమిది సంవత్సరాలలో ఎన్నడూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరపనిది ఈరోజు తెలంగాణలో అధికారం కోసం స్వార్థ రాజకీయాల కోసం చేస్తుంది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలంగాణ అవతరణ గురించి మాట్లాడుతూ తల్లిని చంపి బిడ్డను వేరు చేశారని అన్నారు, తెలంగాణ దినోత్సవం ఎలా జరుపుతారని అడుగుతున్నాం దానికి మోడీ జవాబు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. సబ్బండ వర్గాల హక్కుల కోసం సామాజిక తెలంగాణ ఏర్పడే దాకా ఆమ్ ఆద్మీ పార్టీ పోరాటం చేస్తుందని , నియామకాలు ,నీళ్ళు, నిధులు రాష్ట్ర ప్రజలందరికీ అందే దాకా అలుపు లేని నిరంతర పోరాటం కొనసాగిస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర సెర్చ్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి ఇందిరా శోభన్ ప్రకటించారు. గంగపుత్ర నేతలు వినతి పత్రం అందజేశారు.

# విదేశాల్లోనూ తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

### లండన్, బహ్రెయిన్‌లలో ఘనంగా ఉత్సవాలు అమరులకు నివాళి అర్పించిన ఎన్నారైలు

**హైదరాబాద్, జూన్ 2 (అక్షర వెలుగు):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు లండన్, బహ్రెయిన్‌లలో ఘనంగా జరిగాయి. అక్కడి ఎన్నారైలు వైభవంగా వేడుకలు నిర్వహించారు. లండన్‌లో ఎన్నారై టీఆర్ఎస్, టాక్ సంయుక్తంగా నిర్వహించిన వేడుకల్లో ప్రవాస తెలంగాణ బిడ్డలు పెద్దు ఎత్తున పాల్గొన్నారు. లండన్ లోని హౌంస్లో లో టాక్ ప్రధాన కార్యదర్శి సురేష్ బుడుగం అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు కార్యవర్గ సభ్యులంతా కలిసి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ముందుగా తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ చిత్ర పటానికి పూలతో నివాళులర్పించి, అమరవీరులని స్మరించుకొని రెండు నిమిషాలు మౌనం పాటించారు. టాక్ అధ్యక్షుడు రత్నాకర్ కడుదుల మాట్లాడుతూ.. ముందుగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలంగాణ బిడ్డలందరికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అమరుల ఆశయాలు, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్నిఎంతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. గణాంకాల ప్రకారంగా అభివృద్ధి సూచీలో ఎందులో చూసినా తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని రత్నాకర్ తెలిపారు. టాక్ సంస్థ చేస్తున్న సాంస్కృతిక సేవ కార్య క్రమాల గురించి వివరించారు. టాక్ ఉపాధ్యాక్షురాలు శుషమన రెడ్డి మాట్లాడుతూ.. టాక్ ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని, మేమంతా కేవలం నేడు సంబరాలకు పరిమితం కాకుండా, నాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నామని ఉద్యమ జ్ఞాపకాలని గుర్తు చేసుకున్నారు. టీఆర్ఎస్ ముఖ్య నాయకులు అబూ జాఫర్ వందన సమర్పణతో కార్యక్రమం ముగించారు. కార్యక్రమంలో టాక్ ఉపాధ్యక్షుడు సత్య చిలుము, అడ్వైజరీ చైర్మన్ మట్టా రెడ్డి, టీఆర్ఎస్ లండన్ ఇంచార్జి నవీన్ భువనగిరి, టాక్, టీఆర్ఎస్ నాయకులు మల్లా రెడ్డి , సురేష్ బుడుగం, సత్యపాల్,శ్రావ్, సుప్రజ, స్వాతి బుడుగం, రవి రెటినేని, రవి ప్రదీప్, సృజన్ రెడ్డి, ప్రశాంత్, సురేష్ గోపతి, హరి నవాపేట్, మని తేజ, నిఖిల్, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు. బహరేన్‌లో ఎన్నారై టీఆర్ఎస్ సెల్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎన్నారై టీఆర్ఎస్ సెల్ ప్రధాన కార్యదర్శి పుప్పాల లింబాద్రి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ముందుగా అమరవీరులను స్మరించుకొని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి ఆనందోత్సాలతో రాష్ట్రావతరణ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నారై టీఆర్ఎస్ సెల్ అధ్యక్షుడు రాధారపు సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడు వెంకటేష్ బొలిశెట్టి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం అసువులు బాసిన అమరుల త్యాగాలను నిజం చేస్తూ సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిత్యావసరాల ధరలు పెంచి సామాన్యుల నడ్డివిరుస్తున్నదని మండిపడ్డారు. రానున్న రోజుల్లో ప్రజలు ఆ పార్టీకి సరైన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు సంగేపు దేవన్న, చెన్నమనేని రాజేందర్ తదితరులు ఉన్నారు.




# చలన చిత్రం

ఒకేరోజు రెండు సినిమాలు విడుదల

## విక్రమ్‌కు పోటీ ఇవ్వబోతున్న మేజర్

విశ్వనటుడు కమల్ హాసన్ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ విక్రమ్ సినిమాతో మేజర్ ఢీ కొనబోతుంది. ఈ రెండు సినిమాలు జూన్ 3వ తేదీన బాక్సాఫీస్ వద్ద బరిలోకి దిగబోతున్నాయి. దేశ వ్యాప్తంగా మేజర్ సినిమాను భారీగా విడుదల చేయబోతున్నారు. రియల్ హీరో మేజర్ సందీప్ కథ కావడంతో దేశ వ్యాప్తంగానూ అంచనాలు బాగానే ఏర్పడ్డాయి. అయితే, ఈ సినిమాకు తమిళనాట మాత్రం కమల్ హాసన్ హీరోగా నటించిన విక్రమ్ మూవీతో గట్టిపోటీ తప్పకపోవచ్చు.. అని టాక్ వినిపిస్తోంది. వాస్తవంగా మేజర్ సినిమా చిత్రీకరణ ప్రారంభం అయినప్పటి నుంచే ఇటు సౌత్ అటు నార్త్ ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగించడంలో మేకర్స్ టీమ్ సక్సెస్ అయింది. ఈ సినిమాను సూపర్ స్టార్ మహేష్ బాబు, సోని పిక్చర్స్ వారు కలిసి దాదాపు మూడు సంవత్సరాల క్రితం ప్రారంభించారు. ఎప్పుడో రిలీజ్ కావాల్సిన మేజర్ సినిమా కరోనా వల్ల చాలా ఆలస్యమవుతూ వచ్చింది. మహేష్ బాబు సంస్థలో మొదటిసారి బయటి హీరోతో చేస్తున్న సినిమా ఇదే. తెలుగు రాష్ట్రాల్లో మహేష్ బాబు బ్రాండ్ ఇమేజ్ కారణంగా భారీగానే ఓపెనింగ్స్ ఉండే అవకాశం ఉంది. యూఎస్‌లో అడివి శేష్‌కు ఉన్న ఇమేజ్ వల్ల కూడా మంచి వసూళ్లు నమోదవుతాయని చెప్పుకుంటున్నారు. ఉత్తరాదిన సందీప్ ఉన్ని కృష్ణన్‌కు ఉన్న క్రేజ్ కారణంగా భారీ ఓపెనింగ్స్ ఖాయం అంటున్నారు. తమిళనాట మాత్రం సినిమాకు కాస్త ఇబ్బందులు తప్పవట. దీనికి కారణం విక్రమ్ సినిమా అక్కడ 100 కోట్ల టార్గెట్‌తో రంగంలోకి దిగుతోంది. అద్భుతమైన సినిమా అంటూ కమల్ సన్నిహితులు , విక్రమ్ యూనిట్ సభ్యులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. కాబట్టి తమిళనాట ఈ సినిమాను బీట్ చేసి మేజర్ దూసుకుపోవాలంటే కాస్త కష్టమే అని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




## సర్కార్ వారి పాటలో మరో మాస్ సాంగ్




సూపర్ స్టార్ మహేష్ బాబు సర్కారు వారి పాట చిత్రంలో మాంచి మాస్ సాంగ్‌ను చిత్రబృదం జోడించింది. రిపటెడ్ ఆడియన్స్ కోసం దీనిని జోడించారని తెలుస్తోంది గత నెల 12న భారీ అంచనాల మధ్య విడుదలైన సర్కారు వారి పాటకు తొలి రోజే మిక్స్డ్ టాక్ వచ్చింది. అయినా కూడా టాక్‌తో సంబంధం లేకుండా వసూళ్ళు రాబడుతూ బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తోంది. మూడోవారం కూడా ప్రేక్షకులను అలరిస్తున్న ఈ సినిమాలో తాజాగా 'మురారి బావ' అనే మాస్ బీట్ సాంగ్‌ను మేకర్స్ యాడ్ చేశారు.గత నాలుగైదు రోజులుగా ఈ సాంగ్‌ను యాడ్ చేస్తారనే వార్తలు వచ్చాయి. దీనికి కారణం స్వయంగా దర్శకుడు పరశురాం..మురారి బావ సాంగ్‌ను షూట్ చేశాము. కానీ, ఆ సాంగ్‌ను సినిమాలో చేర్చలేదు. త్వరలో అభిమానుల కోసం జత చేస్తాము.. అని చెప్పడమే. అలాగే, ఈరోజు నుంచి అర్మాన్ మాలిక్ - గీతా మాధురి కలిసి పాడిన ఈ మాస్ సాంగ్ థియేటర్స్‌లో సందడి చేస్తోంది. థమన్ సంగీతం అందించిన ఈ సినిమాలోని సాంగ్స్ అన్నీ ఇప్పటికే చార్ట్ బస్టర్‌గా నిలిచాయి. ఇప్పుడు జత చేసిన 'మురారి బావ' అభిమానులను, ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటుందని చిత్రబృందం నమ్మకంగా చెబుతున్నారు. ఇక త్వరలోనే యూట్యూబ్‌లోనూ ఈ సాంగ్ వదలబోతున్నారు.

## ప్రభాస్ సలార్‌పై భారీ అంచనాలు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా కేజీయఫ్ ఫేం ప్రశాంత్ నీల్ రూపొందిస్తున్న చిత్రం 'సలార్'. భారీ బడ్జెట్‌తో పాన్ ఇండిచా మూవీ సలార్‌ను తెరకెక్కుతోంది. 'కేజీఎఫ్' .. 'కేజీఎఫ్ 2' సినిమాలతో సంచలనం సృష్టించని ప్రశాంత్ నీల్ ఈ మూవీకి దర్శకుడు కావడంతో సలార్‌పై ఎన్నో అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్ నటించిన రాధేశ్యామ్ మూవీ ఆశించిన విజయం సాధించకపోవడం డార్లింగ్ ఫ్యాన్స్ సలార్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గనుల నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో యాక్షన్ ఎపిసోడ్స్‌ను ఓ రెంజ్‌ల ప్రశాంత్ నీల్ డిజైన్ చేశాడట. సినిమా మొదలైన దగ్గర నుంచి ఒక సీన్‌కి మించి మరో సీన్ ఉండేలా ఆయన ప్లాన్ చేశాడని అంటున్నారు. ఈ సినిమా చాలా ఫాస్టుగా మొదలైనప్పటికీ అంతే ఫాస్టుగా షూటింగు జరుపుకోలేకపోయింది. ప్రభాస్ ఆదిపురుష్, ప్రాజెక్ట్ కే వంటి చిత్రాల షూటింగ్‌తో బిజీగా ఉండటంతో ఈ మూవీ షూటింగ్ ఆలస్యమైంది. ఎప్పుడో సెట్స్‌పైకి వచ్చిన ఈ మూవీ ఇప్పటి వరకు 35 శాతం మాత్రమే చిత్రీకరణ జరుపుకుందట. ఇక ప్రభాస్ ఆదిపురుష్ షూటింగ్ పూర్తవడం, ప్రశాంత్ నీల్ కేజీయఫ్ 2 విడుదల కావడంతో డైరెక్టర్ పూర్తిగా సలార్‌పై దృష్టి పెట్టాడట. అంతేకాదు దీని తర్వాత ఆయన ఎన్టీఆర్‌తో సినిమా చేయాల్సి ఉంది. అందుకే త్వరగా సలార్ పూర్తి చేసి ఎన్టీఆర్ చిత్రాన్ని సెట్స్‌పైకి తీసుకురావాలనే ఆలోచన ప్రశాంత్ నీల్, ఆయన బృందం ఉన్నట్లు సమాచారం. అందుకే ఇకపై సలార్ షూటింగు ఆగకుండా వరుస షెడ్యూల్స్‌ను ఆయన ఎ÷–లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. అందుకు తగిన విధంగా ప్రభాస్ డేట్స్ తీసుకోవడం కూడా జరిగిపోయిందని కూడా అంటున్నారు. కాగా ఈ సినిమాకి రవి బస్రూర్ సంగీతాన్ని సమకూర్చుతున్న సంగతి తెలిసిందే.




## ఓటిటిలోనూ ఆర్ఆర్ఆర్ హవా



## నెట్‌ఫ్లిక్స్‌లో మంచి ప్రేక్షకాదరణ

దర్శకధీరుడు రాజమౌళి మలిచిన క్రేజీ మల్టీస్టారర్ 'ఆర్.ఆర్.ఆర్' . యంగ్ టైగర్ యన్టీఆర్ మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ మొదటి సారిగా హీరోలుగా నటించిన ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగానూ విడుదలై ఘన విజయాన్ని సాధించిన సంగతి తెలిసిందే. 1920లో బ్రిటీష్ వారు మనదేశాన్ని పరిపాలించే కాలంలో జరిగిన కల్పిత కథగా జక్కన్న తనదైన శైలిలో తెరకెక్కించిన ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ఏకంగా రూ. 1200 కోట్లు పైచిలుకు వసూళ్ళను కురిపించి సత్తా చాటుకుంది. ఇక ఈ సినిమా హిందీ వెర్షన్ ను మే 20న నెట్‌ఫ్లిక్స్ లోనూ, తెలుగుతో సహా ఇతర వెర్షన్స్‌ను జీ5 లోనూ మొదలు పెట్టారు. అక్కడ కూడా ఈ సినిమాకి అత్యధిక ప్రేక్షకాదరణ దక్కింది. ఈ క్రమంలో నెట్‌ఫ్లిక్స్ లో 'ఆర్.ఆర్.ఆర్' చిత్రం ఒక అరుదైన రికార్డును సాధించింది. నెట్ ఫ్లిక్స్ లో ఈ మధ్యకాలంలో విడుదలైన ఆంగ్లేతర సినిమాల్లో ఆదరణ పరంగా నె. 1 స్థానాన్ని దక్కించుకుంది. ఇంగ్లీష్ కాకుండా ఇతర భాషా చిత్రాల్లో అత్యధికంగా వీక్షించిన చిత్రంగా 'ఆర్.ఆర్.ఆర్' ప్రత్యేకంగా నిలిచింది. 'ఆర్.ఆర్.ఆర్' చిత్రం డీవోపీ సెంథిల్ కుమార్ తన ట్విట్టర్ ఖాతాలో ఈ విషయాన్ని తెలియచేస్తూ ట్వీట్ చేశారు. దాదాపు 60 దేశాల్లో 18 మిలియన్ వాచ్ అవర్స్‌తో ట్రెండింగ్‌లో నిలిచిన టాప్ 10 చిత్రాల్లో ఒకటిగా నిలిచి తన ప్రత్యేకతను చాటుకుందని అంటూ ట్వీట్ చేశారు. దాంతో ఈ విషయంలో మరోసారి 'ఆర్.ఆర్.ఆర్' చిత్రం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.

## 17న విడుదల కానున్న విరాటపర్వం

రానా దగ్గుబాటి, సాయి పల్లవి జంటగా నటించిన చిత్రం విరాటపర్వం జూన్ 17న విడుదల కాబోతుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్స్‌లో వేగం పెంచేసింది చిత్ర బృందం. అందులో భాగంగా తాజాగా ఈ చిత్రం నుంచి 'నగాదారిలో..'పాటను విడుదల చేశారు. 'నిప్పు ఉంది, నీరు ఉంది నగాదారిలో..చివరికి నెగ్గేదేది, తగ్గేదేది నగాదారిలో..'అంటూ సాగే ఈ పాటకు ద్యావరి నరేందర్ రెడ్డి, సనపతి భరద్వాజ్ పాత్రుడు లిరిక్స్ అందించగా.. ఫోక్ సింగర్ వరం అద్భుతంగా ఆలపించారు. సురేశ్ బొబ్బిలి సంగీతం అందించాడు. హీరో హీరోయిన్ల మధ్య ఉన్న ప్రేమ కథను ఈ పాటలో అద్భుతంగా చూపించారు. ఒక తిరుగుబాటు దారుడు ప్రేమలో పడిన తర్వాత కొత్త ప్రయాణంలో తాను నమ్ముకున్న సిద్ధాంతాలకు పూర్తి భిన్నంగా ఎలా మారాడు అనేది ఈ పాట ద్వారా తెలుస్తుంది. ఇక ఈ సినిమాలో వెన్నెల అనే పాత్రలో సాయి పల్లవి నటిస్తుండగా, రవి శంకర్ అలియాస్ రవన్న అనే కామ్రేడ్ పాత్రలో రానా దగ్గుబాటి నటిస్తున్నాడు. ప్రియమణి, నందిత దాస్, నవీన్ చంద్రలు ముఖ్య పాత్రలు పోషించారు. దగ్గుబాటి సురేశ్ బాబు సమర్పణలో శ్రీలక్ష్మీవెంకటేశ్వరా సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించాడు.



Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com